# టిక్.టిక్.టిక్

## వి. మోహన్ కుమార్

### చెత్త కథ

ఈ కథ చదివిన పాఠకులకి పోటీ ఉంది
పోటీలో గెలవాలంటే చివరిదాకా చదవండి!

■ "1959 నాటికల్లా ఈ ప్రపంచంలో నలుగురు రాజులు, రాణులు మిగుల్తారు. వాళ్ళే ప్రపంచాన్ని ఏల్తారు" అన్నాడు పరధ్యానం.

అందరూ తలెత్తి అతని వైపు చూశారు.

"ఇది బ్రహ్మంగారు చెప్పారా?" విశ్వం అడిగాడు.

"కాదు ఇంకో పుస్తకంలో వుంది"

ఎదురుగా కూర్చున్న రాజుగోరు ఆలోచిస్తున్నారు. "దీని సిగతరగ! చిన్నప్పట్నుంచి జనరల్ నాలెడ్జి పుస్తకం చదవరా అని పంతులయ్యోమొత్తుకున్నా ఎప్పుడూ దాని ముఖం చూడలేదు ఇదిగో ఇప్పుడొస్తుంది పేచీ ప్రపంచంలో ఇంకా రాజులు, రాణులు ఎందరున్నారు వాళ్ళలో ఎందరు మిగుల్తారు?" రాజుగోరు గింజుకుంటున్నారు.

సౌదీ అరేబియాకి రాజున్నట్టు గుర్తు అది డబ్బున్న దేశం కాబట్టి నలుగురిలో ఆయన ఉండచ్చు ఇక ఇంగ్లండు రాణి రాణిగారి విలువ ఇంకా తరగలేదు మరి మూడో రాజెవరు? జోర్డాను రాజా? అయితే నాలుగో ఆయన?

ఎంత ఆలోచించినా తట్టలేదు

'తనెందుకు కాకూడదు?' గబుక్కున వచ్చిన ఆ ఆలోచనతో ఆయన మీసాలమధ్య నవ్వు మెరిసింది. ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత ఆయన నవ్వడం అదే మొదటిసారి

ఇంతలో ఫోన్ మోగింది. లేచి అందుకున్నాడు రాజు

"హలో!" అంది ఓ తియ్యని కంఠం.

"ఎవరు మాట్లాడుతున్నారు?"

"చెప్పుకోండి"

రాజుగోరు కంగారుపడ్డారు

"జాగ్రత్తగా వినండి బర్మా, గ్రీస్, ఇండియా, అస్సాం ముఖ్య పట్టణాలలో మొదటి అక్షరాల్ని వరుసగా పేరిస్తే నా పేరు వస్తుంది. తాష్కెంట్ ఒప్పందం ఏ ఏడాది జరిగిందో నా ఎత్తు అన్ని అంగుళాలు. నా చెస్ట్ నా ఎత్తులో సగం కంటే నాలుగు అంగుళాలు ఎక్కువ నా నడుం నా చెస్టులో మూడింట రెండు వంతులు నా పేరులోని మొదటి అక్షరం కోడ్ నంబర్ మా ఇంటి నంబర్. నా కోడ్ ప్రకారం మీ పేరులో మొదటి అక్షరం నంబర్ 18 నేను ఉండే కాలని కాశ్మీర్ ముఖ్య పట్టణం. మా వూరు డబ్బున్న నగరం నా కొలతలు పేరిస్తే నా ఫోన్ నంబర్ వస్తుంది అది కనుక్కోలేకపోతే సాలార్‌జంగ్ మ్యూజియంలో నాలుగో హాల్లో వున్న శిల్పం పీఠం కింద ఓ నంబర్ ఉంది ఆ నంబర్ ఉంది ఆ నంబర్ నా యింకో నంబరు నాకు ఫోన్ చెయ్యండి"

ఆమె పెట్టేసింది.

రాజుగోరు ఉక్కిరిబిక్కిరి అయ్యారు చిన్నప్పటినుంచి తనకి బద్ధశత్రువులు రెండు విషయాలు:

ఒకటి : జనరల్ నాలెడ్జి.

రెండు : లెక్కలు

ఈ పిల్ల రెండిటిమీదే సమస్య అల్లింది ఎలా? ఈ లెక్కలుచేసే బదులు మ్యూజియంకి పోయి ఫోన్ నంబర్ తీసుకుని మాట్లాడి ఆ సంగతి చూద్దాం అనుకున్నాడు ఆట మధ్యలో ఆపి, మోటార్ సైకిలెక్కి పరుగెత్తాడు మ్యూజియంకి వెళ్ళి ఆ విగ్రహాన్ని ఎత్తి అడుగున వున్న నెంబర్ని నోట్ చేసుకుంటున్న రాజుగోరు ఎదురుగా వున్న పోలీసుని చూసి ఆశ్చర్యపోయారు.

"పాత విగ్రహాన్ని దొంగిలించడానికి ప్రయత్నిస్తున్నందుకు నిన్ను అరెస్టు చేస్తున్నాం" అన్నాడు పోలీసు.

రాజుగోరి గుండె ఆగిపోయింది. వెంటనే జేబులో చెయ్యిపెట్టాడు. ఆ చేత్తో అతనికి షేక్‌హాండ్ ఇచ్చాడు ఆ కరచాలనంలో కరకరలాడిన కాగితాన్ని పసిగట్టిన పోలీసు అతన్ని వదిలేశాడు

బతుకుజీవుడా అంటూ ఇంటికి వచ్చాడు. స్నేహితులంతా ఇంకా ఆటలో వున్నారు.

"రండి" అన్నాడు పరధ్యానం.

రాజుగోరు అటు చూడకుండా తిన్నగా ఫోన్ దగ్గరకెళ్ళి నంబర్ డయిల్ చెయ్యడం మొదలెట్టాడు. ఎన్నిసార్లు చేసినా ఎంగేజ్డ్ సౌండ్ రావడంతో విసుగుపుట్టి, ఆటలో చేరిపోయాడు.

మళ్ళీ ఫోన్ మోగింది.

"హలో!" మళ్ళీ అదే కంఠం.

"ఫోన్ చెయ్యలేదేం?"

"నేను ఫోన్‌చేస్తే ఎంగేజ్డ్ శబ్దం వస్తోంది"

"ఎందుకు?"

"నీకే తెలియాలి"

"మీరు డయల్ చేసింది మీ నంబరే కాబట్టి"



"ఇది మోసం. నా నంబరే ఇచ్చి నన్ను..."

"మోసంలేదు. నంబర్ అదే. నేను మీచేతుల్లోనే ఉన్నాను కాబట్టి వెతికినా దొరకటంలేదు. ప్రపంచంలో మిగిలిపోయే రాణుల్లో నేను ఒకదాన్ని. జాగ్రత్తగా చూడండి" ఆ అమ్మాయి ఫోన్ పెట్టేసింది.

తన చేతుల్ని చూసాడు రాజుగారు. రాణీగారు కోపంగా చూస్తున్నారు. అప్పుడేచేరిన విదూషకుడు ఫక్కున నవ్వాడు. నవ్వులపాలైనా విదూషకుడు రావడంతో రాజుగారు సంబరపడ్డారు ఉత్సాహంగా ఆటలో లీనమయ్యారు.

పోటీ పోటీ పోటీ...

రాజుగారు ఆడుతున్న ఆట ఏమిటి? ఫోన్‌చేసిన అమ్మాయి పేరు అడ్రస్ ఏమిటి? ప్రపంచాన్ని ఏలుతున్న ఆ నలుగురు రాజులు రాణులు ఎవరు? సరైన సమాధానం వ్రాసిన వాళ్ళని రచయిత ఉచితరీతిన సత్కరిస్తాడు మీ సమాధానం పదిహేనురోజుల్లోగా పంపండి. మొదట అందిన సరైన సమాధానానికి మీరు ఊహించలేని బహుమతి

టెలిగ్రాం, టెలెక్సులు, టెలిప్రింటర్లని, ఇన్సాట్-1బిని కూడా ఉపయోగించుకోవచ్చు.

ఎడిటర్జీ,

కథ సక్సెస్ కావడానికి అవసరమైన కమర్షియల్ గిమ్మిక్కులు, గిమ్మిక్కుల్ని కాచివడపోసి కషాయంచేసి తాగి వంట పట్టించుకుని ఈ కథ వ్రాసాను. ఈ కథకి ముఖ్యం పోటీ. పోటీ లేకుండా కథవేస్తే నేను ఒప్పుకోను. ఇది చదివి వారంరోజుల్లో మీ అంగీకారం పంపించండి. ఆ వారంరోజుల్లో అందకపోతే దీన్ని ఇంకో పత్రికకి పంపించేస్తాను! ఆ తర్వాత పేచీపెడితే నాకు పూచీలేదు మీ ఇష్టం.

-రచయిత

**సమస్యకి సమాధానం:**

**1. పేకాట, 2. రాణి, 3. ఇంటినంబర్ 18, శ్రీనగర్ కాలనీ హైదరాబాద్. 4. డైమండ్, ఆటిన్, ఇస్పేట్, కళావర్**

*



నూతన యవ్వనం పొందండి!

జీవితములో పోగొట్టుకున్న యవ్వనము, నరముల బలమును తిరిగి పొందుటకు ఇతర చికిత్సల వలన ప్రయోజనము పొందక విసుగు చెందినవారు సంపూర్ణ సుఖము పొందుచున్నారు!

భారత ఆయుర్వేద వైద్యములో నిపుణత పొందిన

కవిరాజ్
డా॥ డి. హనుమంతరావు

మహంకాళివీధి, సికింద్రాబాదు. (GOVT REGD)

సలహా ఫీజు 10/- రూ. * మందుల ఛార్జీలు ప్రత్యేకం.

సంప్రదించు వేళలు:
ఉదయం 8 నుండి 12 వరకు పగలు 3 నుండి 7 వరకు.
ఆదివారం: ఉదయం 8 నుండి 12 వరకు.

ప్రతి నెల 4,5 తేదీల్లో విశాఖపట్టణం

హోటల్ [illegible] క్యాంపు కలదు.



వార్తల కోసం, విజ్ఞానం కోసం,
వినోదం కోసం చదవండి
సాటిలేని దినపత్రిక
ఆంధ్రభూమి



వివాహాది శుభకార్యములకు
కావలసిన అన్ని రకముల
సిల్కు చీరెలు, నేత చీరెలు
సూటింగ్స్ & షర్టింగ్స్
లభించు
శుభమంగళ వస్త్రాలయం!

పెండ్లి పట్టుచీరెలు
మా ప్రత్యేకత!

నేడే దయచేయండి!
సుమంగళి
టెక్స్‌టైల్స్
అన్ని రకముల పట్టు చీరెల A.C విభాగము
31, గాంధీరోడ్, తిరుపతి.
Ph: 2198

ABU ADS
Bachi